

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

గణతంత్ర దినోత్సవంలో కలెక్టర్ పమేలా సత్పతి



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి



జెండా వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



- జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యం
- మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణం
- ఆరోగ్యశ్రీతో రూ.10 లక్షల వరకు వైద్యసేవలు

కరీంనగర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేస్తూ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై పోలీసు వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితంగా 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకికవాదం, పునాదిగా భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా ప్రతియేటా గొప్పగా జరుపుకుంటున్నామని అన్నారు.

● పకడ్బందీగా సంక్షేమ పథకాల అమలు

ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరుచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు భద్రతను కల్పించే దిశగా ఆర్టీసీ బస్సుల్లో బాలికలు, మహిళలు, థర్డ్ జెండర్లకు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేసే అవకాశాన్ని కల్పించిందని చెప్పారు. జిల్లాలో ఈ పథకం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 98,46,585 మంది జీరో టికెట్ ద్వారా ఉచితంగా బస్సుల్లో ప్రయాణించారన్నారు.

● ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా నాణ్యమైన, మెరుగైన వైద్యాన్ని ప్రజలకు అందిస్తూ వ్యాధి ఏదైనా సర్కారు ఆసుపత్రిలోనే చికిత్స అనే చందాన ప్రభుత్వ ఆసుపత్రులు అభివృద్ధి చేశామని చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించే దిశగా రూపకల్పన చేసిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైనవారందరికీ 10 లక్షల రూపాయల వైద్య సహాయం అందించేందుకు ఏర్పాట్లు చేశామని కలెక్టర్ చెప్పారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 1,751 మంది వైద్య సహాయాన్ని పొందారని అన్నారు.

● ఆరు గ్యారెంటీల కోసం ప్రజాపాలన

గత డిసెంబరు 28 నుంచి జనవరి 6వరకు రాష్ట్ర ప్రభు త్వం అమలుచేస్తున్న అభయ హస్తం ఆరు గ్యారెంటీల కోసం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి అవసరమైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించామని చెప్పారు. జిల్లాలో ప్రజాపాలనలో మెత్తం 3,22,264 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపట్టామని అన్నారు. చిన్నారులందరూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు మంచి ఆహ్లాద కరమైన వాతావరణంలో విద్యతో పాటు ఉన్నత విలువలు నేర్చుకొని సమాజంలో మంచి పౌరులుగా ఎదగడానికి 'స్నేహిత' కార్యక్రమాన్ని 10 జనవరి 2023న ప్రారంభించడం జరిగిందని అన్నారు

● ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారం

జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో గత ఏడాదిలో వచ్చిన 6,709 పిర్యాదులలో 6,388 పిర్యాదులపై చర్యలు తీసుకున్నామని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేసేందుకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస ప్రతి నిధులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ బండి సంజయ్‌కుమార్, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మేయర్ యాదగిరి సునీల్ రావు, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, అదనపు డీజీపీ రాజు, ఆర్డీవో మహేశ్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూపరాణి పాల్గొన్నారు.

అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం

పోలీసు కమిషనరేట్ పరిధిలోని ప్రజల రక్షణ, భద్రత కోసం పోలీసులు బహుముఖ వ్యూహంతో అమలు చేస్తున్న కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లాలో గంజాయి వంటి మాదక పదార్థాలతో పాటు ఇతర అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. ఎల్ఎండీ రిజర్వాయర్, కేబుల్ బ్రిడ్జిపై ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు చోటు లేకుండా పోలీసు అవుట్ పోస్టులను ఏర్పాటు చేశామని చెప్పారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

కరీంనగర్ కల్చరల్, జనవరి 26: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. మానకొండూరు, జవహర్ బాలభవన్, ఆల్ఫోర్స్ సిద్ధార్థ, మానేరు విద్యాసంస్థల విద్యార్థులు దేశభక్తి సంబంధ మైన పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. విద్యార్థులను, ప్రత్యేక ప్రదర్శనలిచ్చిన వారిని కలెక్టర్ అభినందించారు.

● 'మన బడులు... చదువులమ్మ గుడులు' నాటికకు స్పందన...

కలెక్టర్ పమేలా సత్పతి ఆలోచనల మేరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల గొప్పదనం, విద్యావిధానం గురించి తెలియజెప్పే 'మన బడులు... చదువులమ్మ గుడులు' నాటికకు మంచి స్పందన లభించింది. నంది శ్రీనివాస్ కథ, సమన్వయం చేయగా స్క్రీన్ ప్లే, దర్శకత్వం రాదండి సదయ్య వహించారు. అభినయ శిక్షణను కొత్తకొండ సత్యనారాయణ ఇవ్వగా కేబీ శర్మ సంగీత దర్శకత్వం అందించారు. డీఈవో సీహెచ్ జనార్దన రావు సారధ్యం వహించారు. నాటికలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

- ఎన్నికల్లో మహిళా సంఘాల పాత్ర అనే అంశంపై అవగాహన కల్గించేలా స్వప్న బృందం ఆధ్వర్యంలో ప్రదర్శించిన నాటిక ఆలోచింపజేసింది.

● అబ్బురపరిచిన అగ్నిమాపక విన్యాసాలు...

జిల్లా అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఫైర్ విన్యాసాలు అబ్బురపరిచాయి. ఎ, బి, సి, డి, ఈ విభాగాలకు చెందిన మంటలను ఎలా ఆర్పవచ్చో సందర్శకులకు చూపించారు.



స్వాతంత్ర్య సమరయోధులతో కలెక్టర్ పమేలా సత్పతి, ఎంపీ బండి సంజయ్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, అడిషనల్ కలెక్టర్లు

● స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం

కరీంనగర్ కల్చరల్, జనవరి 26: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో కలెక్టర్ పమేలా సత్పతి, ఎంపీ బండి సంజయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ పలువురు స్వాతంత్ర్య సమయోధులను సన్మానించారు. సన్మానం పొందిన వారిలో బొల్లవరపు బాస్కర్‌రావు (కల్వచర్ల), బీరం కనకారెడ్డి, పొనగంటి భారతి (మొగిలిపాలెం), ఎ రాజ లింగ య్య (ఎల్లపల్లె, సైదాపూర్), కడార్ల జనార్దనా చారి, భూపతి జనార్దన్, బూర వెంకటరాజం, (హుజూరాబాద్), ఎదలాపురం నారాయణ (కాట్నపల్లి), ఆకుల ప్రభాకర్ (సిరి సిల్ల) ఉన్నారు. కార్యక్రమంలో భారత స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాల జాతీయ వేదిక అధ్యక్షుడు బోయినపల్లి హనుమంతరావు, అధికారులు పాల్గొన్నారు.



జాతీయపతాకానికి సెల్యూట్ చేస్తున్న సీపీ అభిషేక్ మొహంతి

● కమిషనరేట్ కేంద్రంలో..

కరీంనగర్ క్రైం, జనవరి 26: పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. క్వార్టర్స్ గార్డ్ వద్ద సీపీ అభిషేక్ మొహంతి, కమిషనరేట్ పరిపాలన కార్యాలయం (సీపీవో) వద్ద అడిషనల్ డీసీపీ (పరిపాలన) సి రాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమాల్లో పోలీసు ఉన్నతాధికారులు, మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అంగన్‌వాడీ స్టాల్‌లో సర్వపిండిని రుచి చూస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

● ఆకట్టుకున్న స్టాళ్లు

కరీంనగర్ కల్చరల్, జనవరి 26: గణతంత్ర దినోత్సవంలో భాగంగా పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. స్టాళ్లను కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలసి సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. డ్వాక్రా మహిళలు తయారు చేసిన పిండి వంటకాలను రుచి చూశారు. పోలీసు డాగ్‌తో సరదాగా గడుపగా డాగ్ కలెక్టర్‌కు షేక్‌హ్యాండ్ ఇచ్చింది. షీటీం స్టాల్, అంగన్‌వాడీ, పోలీసు వెపెన్స్, సేంద్రీయ కూరగాయల ఉత్పత్తి పదార్థాల స్టాళ్లను సందర్శించి నిర్వాహకులను అభినందించారు.



సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తున్న ఎంపీ బండి సంజయ్, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ



సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తున్న అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్



కలెక్టర్‌కు షేక్ హ్యాండ్ ఇస్తున్న పోలీస్ డాగ్

కరీంనగర్ నుంచే పార్లమెంట్ ఎన్నికల శంఖారావం

- రేపు 20వేల మందితో కార్యకర్తల సమ్మేళనం
- హాజరు కానున్న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా
- ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్



బీజేపీ కార్యకర్తల సమ్మేళనం ఏర్పాట్లను పరిశీలిస్తున్న బండి సంజయ్‌కుమార్

భగత్‌నగర్, జనవరి 26: కరీంనగర్ నుంచే భారతీయ జనతాపార్టీ పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నదని ఎంపీ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ అన్నారు. బీజేపీ కార్యకర్తల సమ్మేళనం నిర్వహించనున్న కరీంనగర్ ఎస్సారార్ కళాశాల మైదానాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 28న నిర్వహించనున్నట్లు బీజేపీ కార్యకర్తల సమ్మేళనానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా హాజరు కానున్నారన్నారు. అమిత్‌షా 28న తెలంగాణకు వచ్చి మూడు క్లస్టర్ మీటింగ్‌లలో పాల్గొంటారన్నారు. ఎలక్షన్ మేనేజ్‌మెంట్ మీటింగ్‌లో పాల్గొని చారిత్రక కట్టడాలను పరిశీలిస్తారన్నారు. ఉదయం పాలమూరు క్లస్టర్ మీటింగ్ అనంతరం కరీంనగర్‌లో నిర్వహించనున్న కార్యకర్తల సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. 20 వేల మందితో భారీ ఎత్తున సమ్మేళనం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యకర్తలంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఫిబ్రవరి 5 నుంచి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల వారీగా పాదయాత్ర చేపడతామన్నారు. ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి వాహనంలో వెళ్తానని, గ్రామాల్లో పాదయాత్ర నిర్వహిస్తామన్నారు. ఇరవై రోజుల్లో అన్ని మండలాల్లో పర్యటిస్తానన్నారు. కేంద్రం ఏ గ్రామానికి ఎన్ని నిధులిచ్చిందో పంచాయతీల వారీగా వివరిస్తామన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీనే రద్దుచేశారన్నారు. గవర్నర్‌ను, వ్యవస్థను కించపరిచిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదేనన్నారు. ఒక మహిళా గవర్నర్‌ను అసెంబ్లీలో మాట్లాడనీయకుండా అవమానించారన్నారు. గవర్నర్ పర్యటనలకు ప్రొటోకాల్ పాటించలేదన్నారు. అధికారులను కూడా గవర్నర్ వద్దకు వెళ్లకుండా అడ్డుకున్నారన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు తిరస్కరించారన్నారు. గవర్నర్ అంటే రబ్బర్ స్టాంపులా ఉండాలనుకుంటున్నారు. రాజ్యాంగాన్నే మార్చాలని అంబేద్కర్‌ను అవమానించారన్నారు. ప్రపంచంలో అనేక దేశాలు తమ రాజ్యాంగాలను మార్చుకున్నాయని, భారతదేశంమాత్రం 105 సార్లు సవరించినా మౌలిక స్వరూపాన్ని మార్చలేదన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానానికి పరిమితమవుతుందన్నారు. ఇంకా పెత్తనం చెలాయిస్తామని చూస్తే బీఆర్ఎస్ నేతలపై ప్రజలు తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు.





పేపర్ డిస్ట్రిబ్యూటర్స్ సమస్యలు పరిష్కరించాలి

కరీంనగర్‌టౌన్, జనవరి 26: న్యూస్ పేపర్ డిస్ట్రిబ్యూటర్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యం, కూడలి రాంప్రసాద్‌రావు డిమాండ్ చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగరంలోని జ్యోతినగర్ పార్కులో జాతీయ జెండాను వారు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతీ ఏజెంట్‌కు ఎలక్ట్రికల్ బైక్ సబ్సిడీలో ప్రభుత్వం అందించాలన్నారు. ఇన్సూరెన్స్, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలని కోరారు. మహారాష్ట్రలో ఉన్న పథకాలను ఇక్కడ అమలుచేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కోశాధికారి ఉప్పు రాజేందర్, పెద్దిలక్ష్మీనారాయణ, పచ్చునూరి రాజేందర్, సాయికృష్ణ, 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.

రేపు ఉదయ సాహితి ఆవిర్భావ దినోత్సవం

కరీంనగర్ లీగల్, జనవరి 26: ఉదయ సాహితి సంస్థ ఆవిర్భావ దినోత్సవం వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో ఈనెల 28న ఆదివారం నిర్వహిస్తున్నామని ఆ సంస్థ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది ఎర్రం రాజారెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి కవితల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం చేస్తామన్నారు. ఇందులో ప్రథమ బహుమతి హైదరాబాద్‌కు చెందిన నాంపల్లి సుజాత, ద్వితీయ బహుమతులు మంచిర్యాలకు చెందిన రాజేశ్వరరావు, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన మాడురి అనిత చరణ్, తృతీయ బహుమతులు కరిమల జిల్లా చెందిన అశోక్, మచ్చ విజేందర్, నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన అరుణ్ కుమార్‌కు వచ్చాయన్నారు.







కేంద్ర ప్రభుత్వ విధానాలు సరికాదు

● రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వర్ణ వెంకట్‌రెడ్డి


బైక్ ర్యాలీ చేపడుతున్న కార్మిక సంఘాల నాయకులు

గణేశ్‌నగర్, జనవరి 26: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సరికాదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వర్ణ వెంకట్‌రెడ్డి అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎస్‌కేఎం పిలుపులో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం నుంచి గీతభవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ణ వెంకటరెడ్డి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కేంద్రం విధానాలు కార్పొరేటు, మతోన్మాద శక్తులకు ఊతం ఇచ్చే విధంగా ఉన్నాయని తెలిపారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించారని వివరించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలను అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తోందని విమర్శించారు. రైతులకు ఇబ్బందులు కలిగించే మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్నామని చెప్పిన కేంద్రం మళ్లీ వాటిని అమలు చేసేందుకు యత్నిస్తోందని చెప్పారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా గత యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను తగ్గించిన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్లు పూర్తయినా కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. మరోవైపు నిత్యావసర సరుకుల ధరలను విపరీతంగా పెంచుతూ పేదలపై భారం మోపుతుందన్నారు. ఒకవైపు కార్మిక , రైతు , ప్రజా వ్యతిరేకవిధానాలను దూకుడుగా అవలంబిస్తూ మరోవైపు ప్రజల నుంచి వ్యతిరేకత రాకుండా ప్రజల మధ్య కులాలు , మతాల పేరుతో చిచ్చు పెడుతూ ప్రజలను పక్కదారి పట్టిస్తోందని విమర్శించారు. అందులో భాగంగానే దేశంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, ఇబ్బందులను పక్కదారి పట్టిస్తూ రాజకీయ లబ్ధి కోసం ఇంకా పూర్తిగా నిర్మాణం కానీ అయోధ్య రామ మందిర ప్రతిష్ఠ పేరుతో ముందుకు వస్తుం దన్నారు. కేంద్ర విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య చేసి వచ్చే పార్లమెంటు ఎన్నికలలో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. అన్ని సంఘాలు ఐక్యంగా పోరాడాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొనగంటి కేదారి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కవ్వంపల్లి అజయ్, వడ్ల రాజు, కేపీఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు యు శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి పున్నం రవి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యాదవ్ టేకుమల్ల సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సృజన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో సంబరాలు


స్వీట్లు పంచుతున్న నాయకులు

గణేశ్‌నగర్,జనవరి 26: తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాంకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో టపాసులు పేల్చి సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జేఏసీ, జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు మాట్లాడారు. రాష్ట్రం సాధించుకున్న తర్వాత ఉద్యమకారులకు సరైన గౌరవం గత సర్కార్ ఇవ్వలేదని అన్నారు. ప్రస్తుత ప్రజా సర్కార్ ఉద్యమకారులను గుర్తించి కోదండరాంకు ఎమ్మెల్సీ బాధ్యతలు ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు, మాజీ కన్వీనర్ బండి చంద్రశేఖర్, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు వెంకట మల్లయ్య, తెలంగాణ జేఏసీ కోఆర్డినేటర్, కో చైర్మన్ పెంచాల శ్రీనివాస్, మాడుగుల రాములు ,అధికార ప్రతినిధులు అంజనేయరావు, మహమ్మద్ ఫయాజ్, అలీ, మార్వాడి సుదర్శన్, నాయకులు ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు పిఆర్ శ్రీనివాస్ కుమారస్వామి , తెలంగాణ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ నాగేందర్ సింగ్,కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన కారు

మానకొండూర్, జనవరి 26: మానకొండూర్ మండలంలోని బోరగుట్ట సమీపంలో వద్ద శుక్రవారం రాత్రి విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొట్టింది. హనుమకొండకు చెందిన శ్రీపాల్‌రెడ్డి అనే వ్యక్తి కుమరం భీం జిల్లా సిర్పూర్-కాగజ్‌నగర్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నారు. విధులు ముగించుకొని మంచిర్యాల నుంచి హనుమకొండకు కారులో వెళుతుండగా మార్గమధ్యలో ముందుటైరు పేలింది. దీంతో కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం ధ్వంసమైంది. కాగా శ్రీపాల్‌రెడ్డి సురక్షితంగా బయటపడ్డారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వృద్ధులు మృతి

కరీంనగర్ క్రైం, జనవరి 26 : కరీంనగర్ రూరల్ మండలం గోపాల్‌పూర్, నగునూర్‌లలో శుక్రవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వృద్ధులు మరణించారని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదాల్లో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన బావు ఎల్లయ్య(72), ఆలకుంట సాయిలు(68)లు తీవ్రగాయాలతో ప్రమాదస్థలంలోనే దుర్మరణం చెందారు. సింగరేణిలో పనిచేసి పదవీవిరమణ పొందిన బావు ఎల్లయ్య, అతని భార్య టీవీఎస్ ఎక్సెల్‌పై గురువారం కొలనూరు నుంచి కరీంనగర్ శివారులోని కృష్ణనగర్‌లో తన కొడుకు బావు తిరుపతి ఇంటికి వచ్చా రు. శుక్రవారం తిరిగి కొలనూరుకు ద్విచక్రవాహనంపై ఇద్దరు వెళుతుండగా కరీంనగర్ రూరల్ మండలం గోపాల్‌పూర్ కెనాల్ వద్ద రాజీవ్‌రహదారిపై వెనుక నుంచి సిమెంట్ కంటైనర్ ఢీకొట్టి ఎల్లయ్యపై నుంచి వెళ్లడంతో తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీ సులు తెలిపారు. మృతుడి కొడుకు తిరుపతి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. అలాగే కరీంనగర్ రూరల్ మండలం నగునూర్‌కు చెందిన ఒడ్డెర కూలీ అయిన ఆలకుంట సాయిలు శుక్రవారం ఉదయం టీ తాగేందుకు ప్రతిమ ఆసుపత్రి వద్దకు వెళుతుండగా జూబ్లీనగర్ క్రాస్‌రోడ్ వద్ద వెనుక నుంచి ఐషర్ వ్యాన్ ఢీకొట్టగా రెండు కాళ్లకు, పొట్టభాగంలో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుడి కొడుకు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కొండచిలువ


చనిపోయిన కొండచిలువ

ఎల్లారెడ్డిపేట, జనవరి 26: ఎల్లారెడ్డిపేట మండలం అగ్రహారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలోకి శుక్రవారం కొండచిలువ ప్రత్యక్షమైంది. విద్యార్థులు భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న భజరంగ్ యువజన సంఘం సభ్యులు చేరుకుని కొండచిలువను హతమార్చారు. దాంతో ఊపిరి పీల్చుకున్నారు. ధైర్యంతో కొండచిలువను చంపేసిన యువకులను స్థానికులు అభినందించారు. పాఠశాల ఆవరణలో నర్సరీ కొనసాగుతుండడం వల్ల పాములు, విష పురుగులు సంచరిస్తున్నాయని సభ్యులు, తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. నెల రోజుల కిందట పాఠశాల తరగతి గది కిటికి వద్దకు రెండు మీటర్ల పొడవు ఉన్న పాము వచ్చిందని తెలిపారు. తరుచు పాములు వస్తుండడంతో విద్యార్థులు భయంతో బిక్కుబిక్కుమంటు పాఠాలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు , ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాల ఆవరణలో ఉన్న నర్సరీని వేరే ప్రాంతానికి తరలించి విద్యార్థులకు విష ప్రాణుల నుంచి రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

నేటి నుంచి మైలారం మల్లికార్జునస్వామి జాతర


మైలారంలోని మల్లికార్జున స్వామి ఆలయం

గన్నేరువరం, జనవరి 26: మండలంలోని మైలారం గ్రామంలోని శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో శనివారం నుంచి రెండు రోజుల పాటు జాతర మహోత్సవాలను నిర్వహించ నున్నట్లు ఆలయకమిటీ చైర్మన్ వరాల పర్శరాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం నుంచి స్వామివారి పల్లకి సేవ, ఒగ్గు కళాకారులచే ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఆదివారం పెద్ద పట్నాలు, స్వామివారి కల్యాణం, అభిషేకం, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకోవాలని కోరారు.



డెంగీతో వార్డు సభ్యురాలి మృతి


సరిత(ఫైల్)

మానకొండూర్, జనవరి 26: కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యురాలు అమ్మిగల్ల సరిత (34) డెంగీ వ్యాధితో గురువారం రాత్రి మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సరిత గ్రామంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో కొంత కాలంగా వంట చేస్తోంది. వారం రోజుల క్రితం తీవ్రమైన జ్వరం రావడంతో కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జ్వరం తగ్గక పోవడంతో వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. నెల రోజుల క్రితం మృతురాలి అత్తమ్మ మల్లమ్మ అనారోగ్యంతో మరణించింది. ఒకే ఇంటిలో ఇద్దరు మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. సరితకు భర్త, ఇద్దరు కుమార్తెలు, 14నెలల కుమారుడు ఉన్నారు.

కోడి కోసమని వెళ్లి.. కనిపించకుండా పోయిన భక్తుడు


పెద్ద శ్రీనివాస్, దోర్నాల సమ్మయ్య

వేములవాడ, జనవరి 26: బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయం ముందు కోయడానికి కోడి తీసుకువస్తానంటూ వెళ్లిన ఓ భక్తుడు కనిపించకుండా పోయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో కొద్ది వారాలుగా వేములవాడకు భక్తులు పోటెత్తు తున్నారు. ఈ క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన పెద్ద శ్రీనివాస్ (45) సరిత దంప తులు కుటుంబ సమేతంగా ఈనెల 21వ తేదీన వేములవాడకు వచ్చారు. రాజన్నను దర్శించుకొని 22వ తేదీన బద్దిపోచమ్మ ఆలయం వద్దకు వచ్చి మొక్కులు చెల్లించుకునేందుకు సిద్ధమయ్యారు. అమ్మవారి మొక్కు కోసం కోడిని తీసుకు వస్తానని వెళ్లిన శ్రీనివాస్ కనిపించకుండా పోయాడు. దీంతో భార్య సరిత శుక్రవా రం వేములవాడ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన భర్త 5.6 ఫీట్ల ఎత్తు, బక్క పల్చగా కోలముఖం, తెలుపు రంగులో ఉంటాడని ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా, ఇదే జిల్లాలోని జంగిడి గ్రామానికి చెందిన దోర్నాల సమ్మయ్య అనే 45 సంవత్సరాల వయస్సు ఉన్న అతను రాజన్న ఆలయ పార్కింగ్ స్థలంలో ఈనెల 22న అదృశ్యమయ్యాడని అతడి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రెండు కేసులను దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ కరుణాకర్ తెలిపారు.

ఎనిమిది మంది జీవిత ఖైదీల విడుదలకు సిద్ధం

కరీంనగర్ క్రైం, జనవరి 26: వివిధ నేరాల్లో జైలుశిక్ష అనుభవిస్తున్న సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీవితఖైదు అనుభవిస్తూ, అనారోగ్యం, వృద్ధాప్యం, ఇతర సమస్యలతో బాధపడుతున్న ఖైదీల శిక్ష కాలాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా 231 మంది ఖైదీలను ప్రభుత్వం జైలు నుంచి విడుదల చేయనుండగా కరీంనగర్ జిల్లా జైలు నుంచి ఎనిమిది మంది జీవిత ఖైదీలు విడుదుల కానున్నారు. 10 సంవత్సరాల శిక్షాకాలం పూర్తి అవటంతోపాటు నాలుగు సంవత్సరాల రెమిటేషన్ కలిగిన ఖైదీలు విడుదలకు అర్హులు. ఈ అర్హత కింద జిల్లా జైలులో ఎనిమిది మంది ఖైదీలు శనివారం విడుదల కానున్నారు. విడుదల కానున్న ఏడుగురు జీవితఖైదీల్లో ప్రస్తుతం ఏడుగురు ఖైదీలు ఓపెన్ జైలు పెట్రోల్‌బంక్‌లో పనిచేస్తుండగా మరొక ఖైదీ వృద్ధాప్యంతో జైలులోనే ఉంటున్నాడు. విడుదల జాబితా సిద్ధమైనప్పటికీ ప్రభుత్వ ఉత్తర్వులు ఇంకా అందకపోవటం, జైలు సమయం కూడా ముగియటంతో శుక్రవారం విడుదల కాలేకపోయారు.

సుల్తానాబాద్ స్వప్న కాలనీలో చోరీ

సుల్తానాబాద్, జనవరి 26: సుల్తానాబాద్ పట్టణంలోని స్వప్న కాలనీలో గురువారం రాత్రి శివరాత్రి శోభారాణి ఇంట్లో దొంగతనం జరిగింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం బీరువాలో దాచిపెట్టిన బంగారం, నగదును దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఇంట్లో సీసీ కెమెరాలు ఉన్నా ఆధారాలు దొరకకుండా ఉండేందుకు హార్డ్ డిస్క్‌ను ఎత్తుకెళ్లారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఏసీపీ ఎడ్ల మహేష్ ఆధ్వర్యంలో సీఐ జగదీష్, ఎస్ఐ విజేందర్‌లు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంలతో శుక్రవారం దర్యాప్తు చేపట్టారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. శోభారాణి కుమారుడు రఘు సింగపూర్‌కు వెళ్లాడని, అతను వస్తే బంగారం, నగదు ఎంత పోయాయో వివరాలు తెలుస్తాయని శోభారాణి పోలీసులకు తెలిపారు.

ఉపకాలువలో మృతదేహం లభ్యం

ఎలిగేడు, జనవరి 26 : మండలంలోని ర్యాకల్‌దేవ్‌పల్లి, ముప్పిరితోట గ్రామ శివారులోని డి-86 ఉపకాలువలో 50-55 ఏళ్ల గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. గుండ్రని మొఖం, బ్లూ కలర్ నిక్కర్ ధరించి ఉన్నాడని ఈ వ్యక్తి సంబందించి వివరాలు జూలపల్లి ఎస్సై ఫోన్ నంబర్ 8712656513కి తెలియజేయాలని ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


భైర శేఖర్(ఫైల్)

కరీంనగర్ క్రైం, జనవరి 26: కరీంనగర్ మానేరు బైపాస్‌రోడ్‌లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భైర శేఖర్(22) అనే యువకుడు మృతి చెందాడు. కరీంనగర్ ఒకటో ఠాణా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి ధర్మారం మండలం చామనపల్లికి చెందిన శేఖర్ కొంత కాలంగా కరీంనగర్‌లోని విద్యానగర్‌లో నివాసం ఉంటూ ఇక్కడే కూలీ పనిచేస్తూ జీవిస్తున్నాడు.. శేఖర్ మరో ఇద్దరు స్నేహితులు కలిసి మూడు ద్విచక్రవాహనాలపై ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలో జెండా ఎగురవేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పనికి వెళుతుండగా ఐటీ టవర్ మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై నుంచి కిందపడిన శేఖర్‌కు తలకు తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

గంజాయి పట్టివేత


నిందితుల అరెస్టు చూపుతున్న ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ నాగేశ్వర్‌రావు

కరీంనగర్ క్రైం, జనవరి 26: కరీంనగర్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం రేకుర్తి షేక్‌ఖాన్‌నగర్‌లో జరిపిన దాడుల్లో 703 గ్రాముల నిషేధిత గంజాయి పట్టుబడింది. గంజాయితో దొరికిన సమీర్‌భేగ్, షేక్ రిజ్వాన్, రహీం చావూస్‌లపై కేసు నమోదు చేశామని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి గంజాయితో పాటు రెండు మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్, హెడ్‌కానిస్టేబుల్ మోసిన్, కానిస్టేబుళ్లు కుమార్ యాదవ్, ఖాసీం, కమలాకర్, కమాలుద్దీన్, సంతోష్ పాల్గొన్నారు.

తాటి చెట్టుపై నుంచి పడి గీతకార్మికుడికి గాయాలు

వేములవాడ టౌన్, జనవరి 26: తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు గీతకార్మికుడు జారి పడిన సంఘటన వేములవాడ మున్సిపల్ పరిధిలోని కొనాయపల్లి 13వ వార్డులో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గడ్డమీది లస్మయ్య అనే వ్యక్తి తమ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో మోకు జారి ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. దీంతో లస్మయ్యకు తీవ్రగాయాలు కాగా పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నట్లు కౌన్సిలర్ గడ్డమీది లావణ్య శ్రీనివాస్ తెలిపారు.

ఉద్యోగులకు వెంటనే పీఆర్సీ అమలుచేయాలి

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్


మాట్లాడుతున్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

భగత్‌నగర్, జనవరి 26: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే పీఆర్సీ అమలుచేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని ఎంపీ కార్యాలయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) కరీంనగర్ జిల్లా శాఖ రూపొందించిన నూతన డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల జీవితాలను చిన్నాభిన్నం చేసిన 317 జీవోను సవరిస్తారా లేదా స్పష్టం చేయాలన్నారు. పాఠశాలల్లో స్కావెంజర్లులేక ప్రభుత్వ పాఠశాలలు దుర్వాసన వెదజల్లుతున్నాయన్నారు. ఉద్యోగులకు డీఏలు చెల్లించడంతో పాటు కొత్త పీఆర్సీ నివేదిక తెప్పించుకుని వెంటనే అమలుచేయాలన్నారు. దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. పునర్‌వైభవం, పునర్‌నిర్మాణం కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం అహర్నిషలు కృషిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు, సరెండర్‌లీవులు, జీపీఎఫ్, రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్ వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగోలేదని, రైతు బంధు నిధులు ఆపి ఈ నెల ఉద్యోగులకు జీతాలు చెల్లించిందని వివరించారు. పార్లమెంట్ ఎన్ని కల తర్వాత ఉద్యోగులకు డీఏ, పీఆర్సీ సంగతి అటుంచితే నెలాఖరుకు కూడా జీతాలిచ్చే పరిస్థితి ఉండబోదన్నారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు రావాలన్నా, రాష్ట్రాని కి కేంద్రం నిధులు ఇవ్వాలన్నా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని అత్యధిక ఎంపీ స్థానాల్లో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో తపస్ అధ్యక్ష, కార్య దర్శులు కట్టా రాజేశం, అన్నమనేని తిరుపతిరావు, అంబటి వెంకన్న, వెంకటరమణారావు, శ్రీనివాస్, సుధాకర్, రామస్వామి, కృష్ణ, గోపాల్, ఉదయ్‌కిరణ్‌రావు నర్సింహారెడ్డి, ప్రభాకర్, శశిధర్‌రెడ్డి, వాసు, వి రాధిక పాల్గొన్నారు.

రాజన్న క్షేత్రంలో పోటెత్తిన భక్తులు


క్యూలైన్లో బారులు తీరిన భక్తులు

వేములవాడ, జనవరి 26: దక్షిణ కాశీ వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం శుక్రవారం నాడు భక్తులతో పోటెత్తింది. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకుని స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కు చెల్లించుకున్నారు. బాలాత్రిపురాసుందరీదేవి అమ్మవారి ఆలయంలో కుంకుమపూజ. కళాభవన్‌లో స్వామివారి నిత్యకల్యాణం, సత్యనారాయణ వ్రతం తదితర ఆర్జిత సేవలలో పాల్గొన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో లఘు దర్శనం అమలు చేశారు. దీంతో భక్తులు నందీశ్వరుడి విగ్రహం వద్ద నుంచి స్వామివారిని దర్శించుకున్నారు. అనుబంధ ఆలయమైన బద్దిపోచమ్మ అమ్మవారి ఆలయంలోనూ భక్తుల రద్దీ కొనసాగింది. ఈ సందర్భంగా వారు అమ్మవారిని దర్శించుకుని బోనం మొక్కు చెల్లించుకున్నారు. మేడారం సమ్మక్క సారక్క జాతర సమీపిస్తున్న తరుణంలో గత కొద్ది వారాలుగా ప్రతినిత్యం వేలాదిమంది భక్తులు వేములవాడకు తరలివస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం నాడు సుమారు 50 వేలకు పైగా భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడిపోయింది. కోడె ముక్కుల చెల్లింపు కోసం భక్తులకు కనీసం నాలుగు నుండి ఐదు గంటలకు పైగా సమయం పట్టింది. స్వామివారి సర్వ దర్శనం కోసం నాలుగు గంటల సమయం అవసరమైంది. వసతి గదులు దొరకకపోవడంతో భక్తులు ఇబ్బంది పడ్డారు. ప్రైవేటు అద్దె గదుల యజమానులు గదుల అద్దెను రెండు నుంచి మూడింతలు పెంచి ఇష్టారాజ్యంగా భక్తులను దోచుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.

శివదీక్షలు ప్రారంభం

వేములవాడ, జనవరి 26: వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవ స్థానంలో శుక్రవారం శివదీక్షలు ప్రారంభమయ్యాయి. ఆలయంలోని అభిషేక మండపంలో ఆలయ అర్చకులు దాదాపు 300 మంది భక్తులు శివదీక్ష స్వీకరించారు. నుదుటన విభూతి, కుంకుమ ధరించిన శివ స్వాములకు అర్చకులు రుద్రాక్ష శివ మాల ధారణ గావించారు. ప్రతియేటా శివరాత్రి ముందు శివుడి మాలధారణ చేసి, శివరాత్రి నాడు లింగోద్భవ సమయంలో మాల విరమణ చేయడం రాజన్న క్షేత్రంలో ఆనవాయితీగా వస్తోంది. స్వీకరించిన స్వాముల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. గురుస్వాములు వాసాలమర్రి గోపి, తమ్మల సంతోష్, జంగేటి సంజీవ్, మచ్చ కిషన్, రాపల్లి శ్రీధర్, మ్యాన శ్రీనివాస్ పాల్గొన్నారు.


శివ దీక్ష స్వీకరిస్తున్న భక్తులు

పశు వైద్యాధికారులకు ముగిసిన శిక్షణ

సుభాష్‌నగర్, జవనరి 26: పాడి పశువుల పునరుత్పత్తిలో మెళకువలకు సంబంధించిన పశు వైద్యాధికారులు శిక్షణ ముగిసినట్లు శిక్షణ కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ లింగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17న ప్రారంభమైన ఈ శిక్షణ కార్యక్రమంలో ఆరు రోజులు తరగతి గదిలో మూడు రోజులపాటు తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి, సాయిబుపల్లి, రామడుగు మండలంలోని రంగసాయిపల్లి, దత్తోజీపేట, సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల, కదంబపూర్, గ్రామాల్లో ఉచిత గర్భకోశ నివారణా శిబిరాలను నిర్వహించి, వైద్యుల నైపుణ్యాన్ని ప్రత్యక్షంగా పెంపొందించారు. కార్యక్రమంలో డాక్టర్ జీవికె శర్మ, డాక్టర్ శర్మ, డాక్టర్ ఎస్‌పీ రెడ్డి, డాక్టర్ రాజిరెడ్డి, డాక్టర్ ఎం కోటేశ్వర్‌రావు, డాక్టర్ సాయిచైతన్య, డాక్టర్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

కళారంగంపై వివక్ష సరికాదు

- వృత్తి కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు కృపాదానం

కరీంనగర్ కల్చరల్, జనవరి 26: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసాపత్రాల ప్రదానంలో భాగంగా జిల్లా యంత్రాంగం వివక్ష చూపిందని, సాంస్కృతిక, సాహితీ, క్రీడా రంగాలకు చెందిన వ్యక్తులను విస్మరించడం సరికాదని రాష్ట్ర జానపద వృత్తి కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు జి కృపాదానం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు అవార్డులిస్తుంటే ప్రత్యేక మంత్రి, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉన్న ఈ శాఖకు సంబంధించిన ఒక్కరికి కూడా వేడుకల్లో ప్రశంసాపత్రం ఇవ్వకపోవడంపై కళాకారులు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి నకవులు, కళాకారులు, క్రీడాకారులను ఇకనైనా గుర్తించాలని తెలిపారు. గడ్డం సమ్మయ్య, కొండప్పలకు పద్మశ్రీ రావడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వారిని గుర్తించడం అభినందనీయమని తెలిపారు.

కేశవులు సేవలు చిరస్మరణీయం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్


నాన్నకు ప్రణతి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విప్, ఎమ్మెల్యే అడ్లూరి

ధర్మపురి, జనవరి 26: దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి, మంత్రిగా ప్రజలకు అందించిన కేవీ కేశవులు సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మపురిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, దివంగత కేవీ కేశవులు శత జయంతి సందర్భంగా కూతురు డాక్టర్ కేవీ ప్రణతి రచించిన నాన్నకు ప్రణతి అనే పుస్తకాన్ని శుక్రవారం రాత్రి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ కేశవులు గొప్ప మహనీయుడని ఆయన కొనియాడారు. ఇక్కడే పుట్టి పక్క జిల్లాలో ఎమ్మెల్యేగా గెలిచి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేనేత జౌళి శాఖ మంత్రిగా పని చేసి ఈ ప్రాంతాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీ నాట్యమండలి అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, కేవీ కేశవులు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కేవీ మురళీధర్, ప్రధాన కార్యదర్శి రోహిత్, రిటైర్డ్ జడ్జి కె. రాజన్న, టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, కౌన్సిలర్ జక్కు పద్మ-రవీందర్, శ్రీ లక్ష్మీ నరసింహ నాట్యమండలి కార్యదర్శి కొరిడె నరహరి తదితరులు పాల్గొన్నారు.

●కర్నె అక్కపెల్లి కళ్యాణ మండపంలో కేవీ కేశవులు శత జయంతి సంద ర్భంగా స్థానిక కళాకారులచే శుక్రవారం నిర్వహించబడిన భక్తి సంగీత విభావరి ఆకట్టుకుంది. లక్ష్మీ నరసింహ నాట్యమండలి కార్యదర్శి, ప్రముఖ సంగీత విద్వాంసులు కొరిడె నరహరి, ప్రముఖ గాయకులు గుండి శంకర్‌శర్మ, పాలెపు చంద్రమౌళి, పాడిన శాస్త్రీయ సంగీతం శ్రోతలను అలరించాయి.

● చివరి ఆయకట్టు వరకు సాగునీరు

గొల్లపల్లి: ధర్మపురి నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీ టిని అందిస్తామని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందడం లేదని, కాలువలో పూడికతీత పేరుకుపోయిందని పలువురు లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లడంతో రాఘవపట్నం గ్రామంలోని కాకతీయ డి-64 కెనాల్‌ను శుక్రవారం లక్ష్మణ్ కుమార్ మండల నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. పలు చోట్ల తూముల వద్ద చెత్తాచెదారం పేరుకుపోయిన దిగువ ప్రాంతాలకు అడ్డుగా నిలువడంతో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు, గొల్లపల్లి సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి తన సొంత ఖర్చులు వెచ్చించి జేసీబీతో తూముల వద్ద చెత్తను తీసివేయించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ధర్మపురి తలాపున గోదావరి నది ఉన్నా ఇక్కడి రైతాంగానికి సాగునీరు అందని పరిస్థితి ఉండేదని, కెనాల్స్ ద్వారా నీరందించే సౌకర్యం ఉన్నప్పటికీ గత ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరు అందలేదన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎంను కలిసి వివరించామన్నారు. సీఎం సంబంధిత అధికారులను ఆదేశించారని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి, శ్రీరాములపల్లె ఎంపీటీసీ లంబ ధనవ్వలక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి పాల్గొన్నారు.

ఐదుగురు అంతర్ జిల్లా దొంగల అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న సీఐ శశిధర్‌రెడ్డి

గంభీరావుపేట, జనవరి 26: వరుస దొంగతానాలకు పాల్పడుతున్న ఐదుగురు అంతర్ జిల్లా దొంగల ముఠాను అరెస్ట్ చేశామని, వారి నుంచి రూ. 40 వేల నగదుతోపాటు రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామని సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు. గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నిందితులైన కామారెడ్డి జిల్లా నారాయణపూర్‌కు చెందిన పూడెం అరుణ్‌కుమార్, ఆర్మూర్‌కు చెందిన బోడమీది రవి, గాంధారికి చెందిన గాయిని మైసయ్య, గులుసు లింగం, కామారెడ్డికి చెందిన కలీం అహ్మద్‌ను పెద్దమ్మ స్టేజీ వద్ద పట్టుకున్నట్టు సీఐ తెలిపారు. నిందితులు మండల పరిధిలోని ముస్తాఫనగర్, దమ్మన్నపేట గ్రామాల్లో ఉన్న ఐడియా, బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్‌లలోని బ్యాటరీలను గతేడాది డిసెంబరు 16న దొంగలించారని పేర్కొన్నారు. నారాయణపూర్‌కు చెందిన అరుణ్‌కుమార్ గతంలో బీఎస్ఎన్ఎల్ కంపెనీలో సూపర్ వైజర్‌గా పనిచేశారన్నారు. అరుణ్‌కుమార్ మిగతా నిందితులను కలుపుకుని ఒక ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడేవాడని తెలిపారు. దోచుకున్న వస్తువులను కామారెడ్డిలోని కలీం అహ్మద్ అమ్మేవారని వెల్లడించారు. ఐడియా, బీఎస్ఎన్ఎల్ సిబ్బంది ఫిర్యాదుతో దొంగతనాలకు పాల్పడ్డ వారికి కోసం ఇటీవల గాలింపు మొదలు పెట్టామన్నారు. శుక్రవారం పెద్దమ్మ స్టేజీ వద్ద పట్టుకున్నామని, గాంధారికి చెందిన మరో నేరస్తుడు మ్యాతరి సాయిలు పరారీలో ఉన్నాడని చెప్పారు. నిందితులు గతంలో బాన్సువాడ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనానికి పాల్పడగా, వారి నుంచి లక్షా 50 వేలు, 72 బ్యాటరీలు, దొంగతనానికి ఉపయోగించిన కారును, టాటా ఏసీ ఆటోను అక్కడి పోలీస్‌లు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. వీరు కామారెడ్డి జిల్లాలో 10 కేసుల్లో నిందితులని, ఇప్పటి వరకు పాల్పడిన దొంగతనాలను ఒప్పుకున్నారని వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్సై రాంమోహన్, సిబ్బంది ఉన్నారు.

భూకబ్జా కేసు.. నిందితులకు రెండోసారి పోలీసు కస్టడీ

- కార్పొరేటర్ భర్తపై సీఎం ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు

కరీంనగర్ క్రైం, జనవరి 26: భూకబ్జా, దౌర్జన్యం, బెదిరింపుల కేసులో అరెస్టు అయి కరీంనగర్ జిల్లా జైలులో ఉన్న 12వ డివిజన్ కార్పొరేటర్ తోట రాములు, బీఆర్ఎస్ నాయకుడు చీటి రామారావులను కస్టడీకి ఇవ్వాలంటూ కరీంనగర్ కోర్టులో పోలీసులు పిటిషన్ సమర్పించగా 24 గంటల పోలీసు కస్టడీకి ఇస్తూ గురువారం సాయంత్రం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు తోట రాములు, చీటి రామారావులను శుక్రవారం ఉదయం పోలీసులు కస్టడీకి తీసుకుని ఠాణాకు తరలించారు. అక్కడే రోజంతా విచారణ జరిపినట్లు తెలిసింది. ఒకే వ్యక్తి పేరిట 170 వరకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ఈ డాక్యుమెంట్లు ఎవరైనా పెద్దలకు సంబంధించి బినామీగా ఆ వ్యక్తి పేరిట రిజిస్ట్రేషన్ అయ్యాయా అనే కోణంలో పోలీసులు మరింత లోతుగా విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. భారీసంఖ్యలో డాక్యుమెంట్లు లభించటంతో దీనిని ఆదాయపన్నుశాఖ అధికారులకు కూడా పంపించనున్నట్లు తెలుస్తోంది. కాగా పోలీసు కస్టడీలో ఉన్న ఇద్దరిని శనివారం ఉదయం జైలుకు తరలించనున్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రేకుర్తిలో కొందరు భూకబ్జాలకు పాల్పడ్డారని, వారిపై చర్యలు తీసుకోవాలంటూ దుర్గం మనోహర్ అనే వ్యక్తి శుక్రవారం హైదరాబాద్ సీఎం దర్బార్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్థానిక ఎస్సారెస్పీ భూమిలో ఒక ఉపాధ్యాయుడు భవనం నిర్మించుకోగా అతనికి కొందరు ప్రభుత్వ అధికారులు సహకరించారని తెలిపారు. ఒక కార్పొరేటర్ భర్త స్థానిక ప్రభుత్వ భూమిని కొంత కబ్జా చేశాడని, ఆయనకు మరో అధికారి సహకరించాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. మరికొందరు కూడా పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వీటన్నింటిపై విచారణకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి

● ఎమ్మెల్సీ కవితపై జీవన్‌రెడి ఆగ్రహం


సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

జగిత్యాల టౌన్, జనవరి 26: మరొకరిపై ఆరోపణలు చేసే ముందు కేసుకు సంబంధించిన పూర్తి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని ఎమ్మెల్సీ కవితపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఫైర్ అయ్యారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇంధిరా భవన్‌లో జీవన్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జగిత్యాలలో పర్యటించిన కవిత వాస్తవాలు తెలుసుకోకుండా కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తూ మాట్లాడాన్ని పూర్తిగా తప్పుబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ రాజ్యామా... ఖాకీల రాజ్యమా అని ఇష్టం వచ్చినట్లు కవిత మాట్లాడాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నాన్నారు. జగిత్యాల రూరల్ మండలం హబ్సీపూర్ గ్రామంలో మూడు నెలల క్రింతం జరిగిన సంఘటనలో ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడగా మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముగ్గురు వ్యక్తులతో పాటు బీఆర్ఎస్‌కు చెందిన సర్పంచ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. పోలీసుల నిర్లక్ష్యంతో కేవలం ముగ్గురు వ్యక్తులను మాత్రమే అరెస్టు చేసి సర్పంచ్ పారిపోయినట్లు కోర్టుకు నివేదిక ఇచ్చారన్నారు. సర్పంచ్ మాత్రం గ్రామంలోనే ఉంటూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నప్పటికి పోలీసులు అరెస్టు చేయలేదన్నారు. ఇదేనా బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవలంభించిన ఫ్రెండ్లీ పోలీస్ విధానం అని కవితను ప్రశ్నించారు. మూడు నెలల అనంతరం సర్పంచ్‌ను అరెస్టు చేసి జైలుకు పంపితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కక్ష పూరిత వ్యవహారం ఏముందని ప్రశ్నించారు. పార్టీ కార్యకర్త జైలుకు వెళితే పరామర్శించడం నాయకులుకు సహజమే అయినప్పటికి, హబ్సీపూర్ ఘటనలో చేతికి అందిన కుమారుడు బలవన్మరానికి పాల్పడితే ఆ తల్లి గుండె ఎంత విలవిల్లాండిదో అని ఎందుకు ఆ తల్లిని కవిత పరిమార్శించలేదన్నారు. జాగృతి అనే గొప్ప స్వచ్ఛంద సంస్థకు అధ్యక్షురాలుగా, మహిళాగా, తల్లిగా నీకు పరామర్శించే బాధ్యత లేదా అని ప్రశ్నించారు. రాజకీయ కోణంలో ఆలోచించవద్దని మానవీయ కోణంలో ఆలోచించాలని కవితకు హితవు పలికారు. హబ్సీపూర్ ఘటనలో పోలీసులు విచారణ వేగవంతం చేస్తే అసలు ఆ యువకుడు బలవన్మరణానికి పాల్పడేవాడే కాదన్నారు. దీనికి పోలీసులు పూర్తి బాధ్యత వహించాలని, ఈ కేసుపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని కోరుతూ జిల్లా ఎస్పీకి ప్రత్యేక లేఖను రాయనున్నట్లు ఎమ్మెల్సీ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, యాదాద్రి పవర్ ప్లాంట్ ఇలా ఎన్నో అవినీతిలను వెలక్కితీసి మాట్లాడడం తప్పా అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 40 రోజుల్లోనే బీఆర్ఎస్ నాయకులకు ఇంత ఉలిక్కిపడడం దేనికేనన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ బాగోతాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తాయన్నారు. 2014కు పూర్వం బీఆర్ఎస్ నాయకుల స్థితి గతులు ఎలా ఉన్నాయి.. ఇప్పుడు ఎలా ఉన్నాయి.. ఈ ఆర్థిక సంపద ఎలా వచ్చాయో అన్ని బయటకు వస్తాయన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం, ముస్కు దామోదర్ రెడ్డి, గాజెంగి నందయ్య, జున్ను రాజేందర్, శీలం సురేందర్, చాంద్ పాష, రాధాకిషన్ రావు, విజయ లక్ష్మి, అనిత, సరిత, రమణ, బండ శంకర్, గాజుల రాజేందర్, తురగ రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఉత్తమ సేవలందించిన 224 మందికి ప్రశంసాపత్రాలు

కరీంనగర్ టౌన్, జనవరి 26: జిల్లాలో వివిధ రంగాల్లో ప్రజలకు ఉత్తమ సేవలందిస్తున్న 224 మందికి కలెక్టర్ పమేలా సత్పతి ప్రశంసాపత్రాలు, పురస్కారాలను ప్రదానం చేశారు. అసెంబ్లీ ఎన్నికలను విజయవంతం చేసేందుకు కృషిచేసిన నలుగురు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రఫుల్ దేశాయి (అదనపు కలెక్టర్), లక్ష్మీకిరణ్ (అదనపు కలెక్టర్), ఆర్డీవోలు కె మహేశ్వర్ (ఆర్డీవో), ఎస్ రాజుకు కలెక్టర్ ప్రశంసాపత్రాలను అందజేశారు.

● **జిల్లాస్థాయి అధికారులు:** జి స్వరూపరాణి (డిప్యూటీ కమిషనర్, నగరపాలక సంస్థ), టి పవన్‌కుమార్ (జడ్పీ సీఈవో), ఎల్ శ్రీలత (డీఆర్డీవో), వి పద్మావతి (డీడీఎం), నవీన్‌కుమార్ (జీఎం పరిశ్రమలకేంద్రం), సరస్వతి (డీడబ్ల్యూవో), పి పవన్‌కుమార్ (డీఎండబ్ల్యూవో, ఇన్‌చార్జి డీఆర్వో), తగరం వెంకన్న (జిల్లా ఫైర్ అధికారి), డాక్టర్ లలితాదేవి (డీఎంహెచ్‌వో), బి రవీందర్ (పీడీ, మెప్మా), ఆంజనేయులు (లీడ్ బ్యాంకు మేనేజర్), వేణు మాధవ్ (మున్సిపల్ కమిషనర్, కొత్తపల్లి), శ్రీనివాస్ (మున్సిపల్ కమిషనర్, జమ్మికుంట)

● **రెవెన్యూ శాఖ:** సయ్యద్ మొబీన్ అహ్మద్ (కలెక్టరేట్ సూపరింటెండెంట్), అయేషా తలత్ (ఉర్దూ ఆఫీసర్), జి ప్రణీత్‌కుమార్ (సీనియర్ అసిస్టెంట్), ఎస్ మన్విత్‌సింగ్ (సీనియర్ అసిస్టెంట్), బి రమేశ్, ఎండీ షరీఫ్, ఎండీ అజారొద్దీన్ కౌసర్, ఎ సుజాత, వి దినేష్‌కుమార్, ఎస్ మనోహర్ (రికార్డ్ అసిస్టెంట్), బి సంపత్ (టైపిస్ట్), ఎ కృష్ణవాణి, ఎస్ లచ్చయ్య (ఆఫీస్ సబార్డినేట్), కె విజయ, ఎస్.సంపత్ (టెక్నికల్ మేనేజర్), బాబు (ఐటీ), కె రాజ్‌కుమార్ (టైపిస్టు), బి శివప్రసాద్, ఎస్ పావని (సీనియర్ అసిస్టెంట్), వి మౌనిక (మీ సేవ ఆపరేటర్), ఎం భాస్కర్ (డ్రైవర్), ఎం మల్లేశం (సబార్డినేట్), ఇ వసంత్‌కుమార్ (సీనియర్ అసిస్టెంట్), కె కిరణ్‌కుమార్ (డ్రైవర్), ఎస్ మల్లేశం (సబార్డినేట్), కె మదనయ్య (వర్కర్), గోపి సింగ్ (వర్కర్), అల్లాభక్ష్ (డ్రైవర్), ఎ కొమురయ్య (వర్కర్), అనిల్‌కుమార్ (సబార్డినేట్), బి వరలక్ష్మి (నాయబ్ తహసీల్దార్), కె రాజమధుకర్ (సీ.అ.), ఎం ఫణిసంతోష్ కుమార్ (సర్వేయర్), కె భరత్‌రెడ్డి (జూ.అ.), ఆర్ ప్రీతి (సీ.అ.), ఎ రేణుక (టైపిస్ట్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్), చాంద్‌పాషా (సబార్డినేట్)

● **పోలీసు శాఖ:** పి వినోద్‌కుమార్ (డీఎవో), కె బాపురెడ్డి (ఏఎస్ఐ), ఎండీ నూరొద్దీన్ (ఏఎస్ఐ), ఆర్ ప్రశాంత్‌కుమార్ (హెచ్‌సీ), ఎస్ చంద్రశేఖర్ (హెచ్‌సీ), జి తిరుపతి (సీపీ), జి శ్రీనివాస్‌రావు, డి రవి (పీసీ), ఎండీ అమీర్ పాషా, ఎండీ నజీమ్, సీహెచ్ సంపత్, ఆర్ పరమేశ్వర్, డి అంజనేయులు, జి విజయప్రభాకర్, రాజు నాయక్, పి కిశోర్‌కుమార్, వి శ్రీనివాస్, ఎం ప్రవీణ్ రెడ్డి, ఎండీ రశీద్‌మియా, ఎం నరేశ్, ఎమధూసూదన్, పి.బాలకృష్ణ, ఎ రవీం దర్‌రెడ్డి (హెచ్‌సీ ట్రాఫిక్), ఎ.కృష్ణారెడ్డి (హెచ్‌సీ), ఎం బలరామ్, కె శ్రీనివాస్, డి సతీష్ కుమార్‌రెడ్డి, యు రవీందర్, ఎండీఎఫ్ రహమాన్, కె వెంకటేశ్వర్లు, పి లక్ష్మారెడ్డి, ఎస్ సాంబమూర్తి, డి సంపత్, యు శ్రీనివాస్, టి రామస్వామి (ఏ ఎస్ఐ), పి అంజయ్య (ఏఏవో), విజేందర్ (ఏఆర్ఎస్ఐ), మంద ప్రభాకర్ (హెచ్‌జీ), ఎ లక్ష్మయ్య, ఇ సదానందం, సి ప్రతాప్ (ఏసీపీ), జి తిరుమల్ (సీఐ, ఎలక్షన్ సెల్), పి చేరాలు (ఎస్ఐ), షబానా సుల్తానా (సీ.అ.), వి.కవిత (జూ.అ.), ఎంఎ ముతాలిబ్ (జూ.అ.), నవీన్‌కుమార్ (విజిలెన్స్ పీసీ), సీహెచ్ దీప్తి (డీవోపీ), ఎం సంజీవ్ (వార్డర్), పాక అక్షయ్ (జూ.అ.), యు సంపత్ (ఎస్ఐ)

● **వైద్య ఆరోగ్యశాఖ:** బి పావని (ఏఎన్ఎం), వి నాగేశ్వరి (ఆశ), డాక్టర్ ఎస్ నారాయణరెడ్డి (సివిల్ సర్జన్), ఎం స్వప్న (స్టాఫ్‌నర్స్), డాక్టర్ జి ఇషికా శ్రీ (ఆప్తమాలజీ), డాక్టర్ ఎస్ అనసూర్య (గైనకాలజిస్టు), డి స్నేహలత (నర్సింగ్ ఆఫీసర్), జి చంద్రశేఖర్ (డీవోపీ), కె వేణుగోపాల్‌రావు (ఈఎంటీ), తోడేటి శ్రీనివాస్ (పైలెట్), బి ప్రశాంత్ (పైలెట్), డాక్టర్ టి రవీందర్‌రావు (మెడికల్ ఆఫీసర్), టి.విజయేందర్ (ఫార్మసిస్టు)

● **డీఆర్‌డీఏ:** వి పద్మారెడ్డి (సీ.అ.), ఎ అజయ్‌కుమార్ (సీవో), ఎండీ జమీరొద్దీన్ (సబార్డినేట్), సీహెచ్ ప్రవీణ్‌కుమార్ (బీపీఎం), జి శ్రీధర్ (ఏఏ), కె నిరంజన్ (ఏపీఎం), జి రమేశ్ (సీసీ), కె సరిత (వివోఏ), ఎస్ దివ్యదర్శన్ రావు (పీవో), ఎం నర్సయ్య (పీవో), జి రాధా (ఏపీవో), జి రాజు (ఈసీ), వి కవిత (టీఏ), జి సరిత (సీవో), కె మహేందర్‌రావు (కార్యదర్శి), బి శ్రీనాథ్ (ఎఫ్ఏ), ఎ శ్రీనివాస్ (మేట్), ఎల్ తిరుపతి (సీవో, మెప్మా), జె లక్ష్మి (ఆర్‌పీ)

● **వివిధ శాఖలు:** మేడి వేణుగోపాల్ (నాయబ్ తహసీల్దార్), దావు ఉష (నాయబ్ తహసీల్దార్), కె శ్రీకాంత్ (అకౌంటెంట్), ఎండీ ముజీబ్‌అహ్మద్ (ఛైర్మన్, ల్యాండ్ రికార్డ్స్), శేఖ్ కాసింబీ (ఎక్సైజ్ కానిస్టేబుల్), ఇ నాగరాజు (ఫైర్‌మెన్), ఎం లావణ్య (ఏడీఈ- ఎన్‌పీడీసీఎల్), పి మమత (ఏఈ), దుర్గం శ్రీనివాస్ (జెఎల్ఎం), కె వినోద్‌కుమార్ (వాచ్‌మెన్), ఎ చంద్రశేఖర్ (సబార్డినేటర్), జి చక్రపాణి (హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్), సి రవీందర్‌రెడ్డి (ఎంపీడీవో), బి కవిత (ఆఫీస్ సబార్డినేట్), ఎ సౌమ్య (ఏఈ, పీఆర్), కె శ్రీలక్ష్మి (ఏఈపీఆర్), ఎస్‌డీ అంకూస్‌మియా (సబార్డినేట్), ఎస్ బల్బీర్‌సింగ్ (సూపరింటెండెంట్, డీఐఈవో), ఎల్ ఇతీంద్రబాబు (సీ.అ. డీఈవో), ఇ ఆంజనే యులు (కో ఆర్డినేటర్, భవిత), బోనాల సురేశ్‌కుమార్ (ఎక్సరర్), ఆసంపల్లి నాగరాజు (ఎలక్ట్రీషియన్), కనకలక్ష్మి (లైబ్రేరియన్), ఎం సంతోష్ కుమార్ (జూ.అ. యూనివర్సిటీ), ఎ సింధూ (వలంటీర్), వి రాజేందర్‌రావు (పీడీ, వయోజన విద్య), మహబూబ్‌అలీఖాన్ (అటెండర్), ఇల్లందుల అంజమ్మ (కార్మికురాలు), వి భాస్కర్ డ్రైవర్), కె గణేశ్ (కార్మికుడు), ఎల్ రాంబాబు (లైన్‌మన్), ఎస్ శివాని (ఏఈ చొప్పదండి), భూక్యా రమేశ్ (ఎ.ఇ.కొత్తపల్లి), బి సదానందం (సానిటరీ ఇన్‌స్పెక్టర్, జమ్మికుంట), నూనె స్వర్ణలత (ఏఈవో వ్యవసాయం), ఎస్ తార (సూపరింటెండెంట్) ఎం మంజూల (సబార్డినేట్, డీటీవో), ఎండీ షోయబ్ (షాఫ్), ఆర్ రాధ (సీ.అ. నీటిపారుదల), ఎం అంజి రెడ్డి (ఏఈ), పి అశోక్ (జూ.అ.), ఎ కరుణాకర్ (ఏఈ), ఎం చంద్రయ్య (ఓ ఎస్), జి రవీందర్ (హెల్పర్), సీహెచ్ అంజలి (పశువైద్య), జి సుధాకర్ (వర్క్‌ఇన్‌స్పెక్టర్, ఆర్అండ్‌బీ), కె సంపత్‌కుమార్ (డిప్యూటీ ఎస్‌వో ప్లానింగ్), జి రమేశ్ (ఎంపీఎస్‌వో), ఎం కిరణ్మయి (డిప్యూటీ రేంజ్ ఆఫీసర్), పి కమలాకర్ (మేనేజర్-యూబీఐ), పి రమాదేవి (గ్రామీణ బ్యాంకు మేనేజర్), ప్రతిభా భారతి (మేనేజర్ కేడీసీసీబీ), పి అనసూర్య (అంగన్‌వాడీ హెల్పర్), కె స్వరూప (టీచర్), విజయలక్ష్మి (హెల్పర్), ఎం రాధిక (వార్డెన్), శ్రీధర్‌స్వామి (సీ.అ. సమాచార), వై నరేశ్ (టెక్నీషియన్), కారంకొండ రాంబాబు (టైపిస్టు), బండారి భూమేష్ (సబార్డినేట్), జె శారద (ఎపీఆర్‌వో), దామోదర్ (ఫొటో గ్రాఫర్), శాంతమ్మ (ఏడీ చేనేత), వి.మదన్ (వర్క్‌ఇన్‌స్పెక్టర్, మార్కెటింగ్), కె సురేందర్ (ఇంజనీర్), దీకొండ అర్చన (ఏటీఎం, ఆత్మ), ఎస్ సాయిలు (స బార్డినేట్), కె చిరంజీవి (జూనియర్ ఆడిటర్), సాయిరాం (మార్కెటింగ్), పి ఉమ (సీ.అ. దేవాదాయ), ఆర్ నాగలక్ష్మి (ఎంవీఐ), బి రజనీదేవి (ఏఎంవీఐ), జి రాంచంద్రు, టి వజ్రమ్మ (సబార్డినేట్), డి పద్మ (సూపరింటెండెంట్, మైన్స్), కట్ట మంజులాదేవి (సూపరింటెండెంట్, బాలభవన్), ఎస్ రాధాకృష్ణ (డ్యాన్స్‌మాస్టర్), శ్రీధర్ (కళాకారుడు), మామిండ్ల ప్రసన్నలక్ష్మి (మేనేజర్, వారధి), జె ఆనంద్ (రెస్క్యూఆపరేటర్), తిప్పరవేణి మల్లేశం, ఇ సంపత్ (రె స్క్యూ ఆపరేటర్), ఎం అశోక్‌రావు (కార్యదర్శి, కరీంనగర్ క్లబ్), బి నర్మద (ప్రిన్సిపాల్, అంధుల పాఠశాల), కోట సత్యానందం (అధ్యక్షుడు, వరసిద్ధి వినా యక సేవా సమితి), సీపెల్లి వీరమాధవ్ (కార్యదర్శి, వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్ర మం), రాచమల్ల ప్రసాద్ (ఛైర్మన్, బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి), డాక్టర్ అజయ్ కండల్ (ప్రధాన కార్యదర్శి, రన్నర్స్, సైక్లిస్ట్ అసోసియేషన్), పి కేశవరెడ్డి (రెడ్‌క్రాస్ సొసైటీ)

● సంక్షిప్త సమాచారం..

కరీంనగర్ అర్బన్: రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం కరీంనగర్ రానున్నారు. సాయంత్రం 5 గంటలకు ప్రెస్‌భవన్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంత్రికి సన్మానం చేయనుంది. సాయంత్రం 6 గంటలకు టీఎన్‌జీఓ డైరీ ఆవిష్కరణలో పాల్గొంటారు.

- కాంగ్రెస్‌పార్టీ ఎక్కడా అక్రమ కేసులు పెట్టలేదని, చట్టప్రకారం నడుచుకుంటుందని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగిత్యాలలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్న వాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు.

సుభాష్‌నగర్: నగరంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలోగల బాలకుటీర్ విద్యార్థులకు హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ధనపురి సాగర్, సభ్యులు పాల్గొన్నారు.

కరీంనగర్‌రూరల్: మండలంలోని బొమ్మకల్ గ్రామపంచాయతీ భవనాన్ని సర్పంచ్ పురమల్ల శ్రీనివాస్, జడ్పీటీసీ లలిత ప్రారంభించారు. అనంతరం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను అవిష్కరించారు.

భగత్‌నగర్: భారతీయజనతాపార్టీ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కొండూరి అనిల్‌కుమార్‌ను జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి నియమించారు.

హుజూరాబాద్: పట్టణ శివారులోని ఏకశిల సీబీఎస్ఈ పాఠశాలలో చదువుతున్న జి స్పందన అనే విద్యార్థిని జాతీయ స్థాయి సైన్స్ ప్రదర్శనకు ఎంపికైందని ఛైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ దినేష్‌రెడ్డి శుక్రవారం తెలిపారు.

చిగురుమామిడి: మండలంలోని నవాబుపేట, ముది మాణిక్యం, ఒగులాపూర్ గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బోయిన వెంకటయ్య, తాటిపెల్లి దుర్గవ్వ, చెప్యాల రాంరెడ్డి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ పరామర్శించారు.

గన్నేరువరం: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా పీచుపల్లి సర్పంచ్ పీచు చంద్రారెడ్డి నియామకం అయ్యారు.

- మండలంలోని చొక్కారావుపల్లి, గన్నేరువరం, సాంబయపల్లి, మైలారం, గునుకుల కొండాపూర్, గుండ్లపల్లి గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

రామడుగు: మండలంలోని కొక్కెరకుంటకు చెందిన బీఆర్ఎస్ సర్పంచ్ అభిషేక్‌రెడ్డి ఎంపీ బండి సంజయ్‌కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

● జిల్లా వ్యాప్తంగా మువ్వన్నెల జెండా రెపరెపలు ● ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్.. ఎమ్మెల్యే కార్యాలయంలో గంగుల కమలాకర్ హాజరు




పారడైజ్ పాఠశాలలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు, నృత్యాలు చేస్తున్న బిర్లా ఓపెన్‌మైండ్స్ విద్యార్థులు



జెండా వందనం చేస్తున్న ఎంపీ బండి సంజయ్‌కుమార్



వేడుకల్లో పాల్గొన్న మేయర్ సునీల్‌రావు

కరీంనగర్ టౌన్, జనవరి 26: భారత 75వ గణతంత్ర వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రభుత్వరంగ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ రాజకీయ పార్టీలు, వివిధ యువజన, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ నివాళులర్పించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం, కరీంనగర్ క్లబ్‌లో కలెక్టర్ పమేలా సత్పతి, కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మహేశ్వర్, జడ్పీ కార్యాలయంలో సీఈవో పవన్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఛైర్‌పర్సన్ కనుమల్ల విజయ, అధికారులు, సభ్యులు పాల్గొన్నారు. శాతవాహన యూనివర్సిటీలో ఉపకులపతి ఆచార్య మల్లేశ్ సంకసాల జాతీయ జెండాను ఆవిష్కరించా రు. నగరంలోని పార్లమెంట్ కార్యాలయంలో బీజేపీ, జాతీయ ప్రధానకార్య దర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలా కర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తీగలగుట్టపల్లిలోని తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా మాజీ ఛైర్మన్ జీవీ రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావుతోకలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ బోనగిరి శ్రీనివాస్, మేయర్ క్యాంపు కార్యాల యంలో మేయర్ సునీల్‌రావు, భగత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ వినోద్‌కుమార్ క్యాంపు కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను మేయర్ సునీల్‌రావు ఆవిష్కరించారు. 37వ డివిజన్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కేడీసీసీ బ్యాంకులో ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అర్బన్ బ్యాంకులో అదనపు కలెక్టర్, బ్యాంకు ఇంచార్జి కె.లక్ష్మీకిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, జిల్లా సహకార అధికారి ఎస్.రామానుజాచార్యులు, సీఈవో నునుగొండ శ్రీనివాస్, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ఎన్‌పీడీసీఎల్ కార్యాలయంలో ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ జాతీయ జెండాను ఆవిష్కరించి ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. గాంధీ క్లబ్ ఆఫ్ కరీంనగర్ జిల్లా కార్యాలయం ముందు జిల్లా ఉపాధ్యక్షుడు ఆడెపు కమలాకర్, కామధేను గోశాల ట్రస్టు ఆధ్వర్యంలో అధ్యక్షుడు దారం వినోద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. టీడీపీ అసెంబ్లీ కార్యాలయంలో సీనియర్ కార్యకర్త కళ్యాడపు ఆగయ్య, విద్యానగర్ శ్రీవాసవీమాత ఆర్యవైశ్య అభ్యుదయ సంఘంలో అధ్యక్షుడు గజవాడ అంజనేయులు, ఫిలింభవ న్‌లో క.పి.సో అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● విద్యాసంస్థల్లో...

నగరంలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించి అల్ఫోర్స్ గణతంత్ర ఉత్సవ్-2024 వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పారమిత విద్యాసంస్థల్లో విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఇ ప్రసాదరావు, మానేరు విద్యాసంస్థల్లో విద్యాసంస్థల ఛైర్మన్ కడారి అనంతరెడ్డి, వాల్మీకి, నందిని పాఠశాలల్లో విద్యాసంస్థల ఛైర్మన్, ట్రస్మా అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు, సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, భగవతి, అర్విన్‌ట్రీ విద్యాసంస్థల ఛైర్మన్ బి రమణారావు, శ్రీసరస్వతి శిశుమందిర్ లో అధ్యక్షుడు బల్మూరి కరుణాకర్‌రావు, వివేకానంద రెసిడెన్షియల్ సీబీఎస్ఈ స్కూల్‌లో ఎన్‌సీసీ కేడెట్ల నుంచి ఛైర్మన్ సుధాకర్‌రావు గౌరవ వందనం స్వీకరించగా డాక్టర్ నిహారిక జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రావూస్ పాఠశాలలో ఛైర్మన్ ప్రభాకర్‌రావు, విద్యానగర్‌లోని వోవెల్స్ స్కూల్‌లో కరస్పాండెంట్ జె తిరుపతిరెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మమత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కోరా జాన్సన్ పాఠశాలలో ఛైర్మన్ మహిపాల్‌రెడ్డి, అచీవర్స్ పాఠశాలలో ప్రిన్సిపల్ పల్లవి, బ్లూబెల్స్ పాఠశాలలో ప్రిన్సిపాల్ జంగా సునీతామనోహర్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు.

కరీంనగర్‌రూరల్: రేకుర్తిలోని పారడైజ్ పాఠశాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ ఫాతిమారెడ్డి, అకాడమిక్ సిఈఓ ఉమాకాంత్, ప్రిన్సిపాల్ టి వసంత పాల్గొన్నారు.

● నగరంలోని బిర్లా ఓపెన్‌మైండ్స్ పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ ప్రశాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ బబిత విశ్వనాథన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ (సిబిఎస్ఈ) పాఠశాలలో పాఠశాల ఛైర్మన్, రేకుర్తిలోని షేక్‌ఖాన్ నగర్ మదర్స అరబియా హిఫ్జుల్ ఖురాన్‌లో జరిగిన కార్యక్రమంలో మదర్సా ప్రిన్సిపాల్ ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పాల్గొన్నారు. రేకుర్తిలో 18వ డివిజన్, 19వ డివిజన్ నేతకాని సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జెండాలను బీజేపీ ఎస్సీమోర్చా అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి ఆధ్వర్యంలోఅవిష్కరించారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, బస్‌స్టేషన్ కాంప్లెక్స్‌లో కరీంనగర్ జోన్ ఇన్‌ఛార్జి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి రఘునాథ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● కరీంనగర్‌రూరల్‌మండలం ఎస్‌పీఆర్ పాఠశాలలో ఛైర్మన్ డాక్టర్ విజయ మోహన్‌రెడ్డి, పారమిత విద్యాసంస్థలలో ఛైర్మన్ ఇప్రసాదరావు, కొత్తపల్లి మండల పరిషత్‌కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ పిల్లి శ్రీలతమహేష్, పాల్గొన్నారు.

● నగరంలోని ఆర్‌బీవీఆర్‌ఆర్ బీఈడీ కళాశాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్‌బీవీఆర్‌ఆర్‌రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి, బండ గోపాల్‌రెడ్డి, కాసర్ల మధూకర్‌రెడ్డి, యశ్వంత్‌రెడ్డి, నరహరి సాయిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, విద్యార్థులుపాల్గొన్నారు.

● కొత్తపల్లి మండలం మల్కాపూర్‌లోని జస్టిస్ కుమారయ్య లా కళాశాలలో గణతంత్ర వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి నారాయణ, డైరెక్టర్ క్రిష్ణప్రసాద్, కళాశాలప్రిన్సిపాల్ డాక్టర్ కె జలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

కరీంనగర్ అర్బన్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లోని పద్మనాయక బాలికల వసతిగృహంలో పద్మనాయక వెలమ సంఘం అధ్యక్షుడు జువ్వాడి వేణుగోపాల్‌రావు జాతీయపతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు గంద్ర సంపత్‌రావు, సెక్రెటరీ చీటి ప్రకాష్‌రావు, జాయింట్ సెక్రెటరీ భూపతిరావు, కోశాధికారి నిమ్మనేని భీంరావు, సభ్యులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్: టీఎన్‌జీవో కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ప్రధానకార్యదర్శి సంగెం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

● మెడికవర్ ఆసుపత్రిలో ఆసుపత్రి గైనకాలజిస్టు డాక్టర్ ప్రతిష్ఠారావు జెండా ఆవిష్కరించారు.

● సహకార భవన్‌లో వేడుకలను టీసీఎస్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ జలాలుద్దీన్ అక్బర్ ఆధ్వర్యంలో నిర్వహించగా సహకార ఆడిట్ అధికారి సిహెచ్ మనోజ్‌కుమార్, నాన్‌గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జలాలోద్దీన్ అగ్బర్ తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక కోర్టు చౌరస్తాలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల లక్ష్మణ్ పాల్గొన్నారు.

కరీంనగర్ లీగల్: జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ పతాకావిష్కరణ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రఘునందన్‌రావు, నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన న్యాయవాదులకు బహుమతుల ప్రదానం చేశారు.

కరీంనగర్ క్రైం: జిల్లా జైలులో సూపరింటెండెంట్ జి సమ్మయ్య జాతీయపతాకాన్ని ఎగురవేశారు. ఖైదీలకు స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్‌జైళ్ల అధికారి కె శ్రీనివాస్, జైలు వైద్యాధికారి కె వేణుగోపాల్, జైలర్లు పి శ్రీనివాస్, బి రమేష్ పాల్గొన్నారు.

కరీంనగర్ అర్బన్: నగరంలోని డీసీసీ కార్యాలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయజెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

● గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి నగర కాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● 23, 24, 25, 26, 29వ డివిజన్‌లో టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు.

● హుజూరాబాద్ డివిజన్‌లో..

హుజూరాబాద్: హుజూరాబాద్ డివిజన్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్డీవో రాజు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎంపీడీవో జయశ్రీ, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఏసీపీ జీవన్‌రెడ్డి, సీఐలు రమేష్, రూరల్ సీఐ సంతోష్, ఏడీఏ సునీత, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ రాజేందర్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ దుర్గాభవానీ, హుజూరాబాద్ డిపో డీఎం శ్రీకాంత్, ఎంవీఐ ఠాకూర్ ఈశ్వర్‌సింగ్, కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్, బీజేపీ కార్యాలయాల్లో నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్‌లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంద్రనీల్ జెండాను ఎగరేశారు.

శంకరపట్నం: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ అనుపమ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీవాణి జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

సైదాపూర్: మండల వ్యాప్తంగా జెండా ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దార్ మల్లేశం, ఎంపీడీవో పద్మావతి, ఎస్సై జన్ను ఆరోగ్యం, ఏవో వైదేహి, ఎంఈవో వెంకట నర్సింహారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకట్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేష్, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వీణవంక: మండలంలో జరిగిన వేడుకల్లో ఎస్సై వంశీకృష్ణ, తహసీల్దార్ తిరుమల్‌రావు, ఎంపీడీవో శ్రీనివాస్, పీఏసీఎస్ ఛైర్మన్ మావురపు విజయ భాస్కర్‌రెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండలంలో జరిగిన వేడుకల్లో తహసీల్దార్ రాణి, సీతా రామచంద్రస్వామి ఆలయం ఈవో కందుల సుధాకర్, ఎస్సై రాజకుమార్, ఎంపీడీవో శంకర్, సింగిల్‌విండోఛైర్మన్ పింగిలి రమేశ్ పాల్గొన్నారు.

మానకొండూర్: మండల వ్యాప్తంగా రిపబ్లిక్ వేడుకలను అధికారులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, ఎంపీపీ ముద్దసాని సులోచన, జడ్పీటీసీ తాల్లపల్లి శేఖర్‌గౌడ్, నారదాసు లక్ష్మణ్‌రావు, తహసీల్దార్ రాజు ఎంపీడీవో రాజేశ్వర్‌రావు, సీఐ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

తిమ్మాపూర్: ఎల్ఎండీ కాలనీలో గల క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ కనకయ్య, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి సీఐ స్వామి, ఈఏ న్‌సీ శంకర్, ఎంపీపీ కేతిరెడ్డి వనిత, ఎస్సై చేరాలు పాల్గొన్నారు.

గంగాధర: మండంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జాతీయ జండాను ఎగురవేశారు. తహసీల్దార్ రమేష్‌బాబు, ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రా, ఎస్ఐ పుల్ల అభిలాష్, బూరుగుపల్లి తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ జాతీయ జండాను ఆయన ఎగురవేశారు.

చొప్పదండి: చొప్పదండిలోని అంబేద్కర్‌చౌక్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్యఅతిథిగా హాజరై జాతీయజెండాను ఆవిష్కరించారు. నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ మంగతాయారు, పోలీసు స్టేషన్‌లో సీఐ రవీందర్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శాంతికుమార్, మండల పరిషత్‌లో ఎంపీడీవో స్వరూప, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేందర్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని పెద్ద కుర్మపల్లికి చెందిన రైతు మావురం మల్లికార్జునరెడ్డికి టీఎస్‌బీసీ సంస్థ ఇన్నోవేటివ్ అవార్డును ప్రదానం చేసింది.

గన్నేరువరం: మండలంలో జరిగిన వేడుకల్లో ఎస్సై చందా నరసింహారావు, తహసీల్దార్ భిక్షపతి, ఎంపీపీ లింగాల మల్లారెడ్డి పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ కొత్త వినీత-శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, తహసీల్దార్ ఇప్పా నరేందర్, ఎంపీడీవో మామిడి నర్సయ్య, ఎస్సై బండి రాజేశ్ పాల్గొన్నారు.

రామడుగు: మండలంలో ఎంపీపీ కలిగేటి కవితలక్ష్మణ్, జడ్పీటీసీ మార్కొండ లక్ష్మి కృష్ణారెడ్డి, తహసీల్దారు భాస్కర్, ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎస్సై రమేశ్, ఎంఈవో వేణుకుమార్, ప్యాక్స్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






జడ్పీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న జడ్పీ సీఈవో పవన్‌కుమార్, ఛైర్‌పర్సన్ కనుమల్ల విజయ, డీసీసీ కార్యాలయంలో, గంగాధరలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యేలు కవ్వంపల్లి, మేడిపల్లి, హుజూరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో..

ఉత్తమ సేవలకు 'ప్రశంస'



కలెక్టర్‌చేతుల మీదుగా ప్రశంశాపత్రం అందుకుంటున్న అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



లక్ష్మీకిరణ్ అదనపు కలెక్టర్ | కె మహేశ్వర్ ఆర్డీవో | ఎస్ రాజు ఆర్డీవో | ఎస్ స్వరూపారాణి | టి పవన్‌కుమార్ | ఎల్ శ్రీలత | వి పద్మావతి



ఆయేషా తలత్ | డి ఉష | సరస్వతి | పి పవన్‌కుమార్ | టి వెంకన్న | డాక్టర్ లలితాదేవి | బి రవీందర్ | ఆంజనేయులు | వేణుమాధవ్ | ముబీన్‌అహ్మద్ | నవీన్‌కుమార్



మన్‌మీత్‌సింగ్ | ఎం మల్లేశం | కె బాపురెడ్డి | ఎం చంద్రశేఖర్ | ఎ రవీందర్‌రెడ్డి | ఆర్ పరమేశ్వర్ | ఎం ప్రవీణ్‌రెడ్డి | సి ప్రతాప్ | జి తిరుమల్ | యు శ్రీనివాస్ | డాక్టర్ జి శ్రీకీర్తన



ఇ నాగరాజు | ఎ సౌమ్య | బల్బీర్‌సింగ్ | ఎం సంతోష్‌కుమార్ | కె స్వరూప | ఎస్ వీరమాధవ్ | డాక్టర్ అజయ్‌ఖండల్ | శ్రీనివాస్ | రాజేశ్వరి | ఆనంద్